ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH

Grams "BHOOMI"
Phone: Editorial—72137
Office: Three Lines—72126

Regd. No. H/SD-6: ఉదయం •

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాబినెట్ 249 సెం. మీ. వరకు సెం. మీ.	18	4.40
కంట్రాక్టు 250 సెం. మీ.	12 నెలంతకు	2.30
కంపెనీ డెంధర్లు, కోర్టు నోటీసులు		5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.		4.40
ప్యానల్స్, క్యాబినెట్		38.00
కంట్రాక్టు 120 ప్యానల్స్	12 నెలంతకు	37.50

(సర్‌చార్జి 20% అదనం)
వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	5–40	6–00	6–60
మూడు నెలలకు	16–20	18–00	19–80
అర్ధ సంవత్సరానికి	32–40	36–00	39–60
సంవత్సరానికి	64–80	72–00	79–20

వివరాలకు:— సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి"
36, సరోజినీదేవిరోడ్, సికింద్రాబాద్–3 (ఆం.ప్ర.)

113345

సంపుటి : 15 సంచిక 118 • సికిందరాబాద్ 30—1—1975 గురువారం • 4 పేజీలు : 18 పైసలు

నిరుద్యోగ్యం-ధరల పెరుగుదల నివారణ చర్యల ఆవశ్యకత

విధానసభలో కాంగ్రెస్ బలం 242కు పెరిగినట్లు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 29

వివిధ ప్రతిపక్ష పార్టీలకు చెందిన 21 మంది కాంగ్రెసుపక్షాలో చేర్చుకోవడంతో రాష్ట్ర విధానసభలో అధికారపక్ష బలం 242కు పెరిగినది. సభలో మొత్తం స్థానాలు 289.

21 మంది సభ్యులు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో చేరినట్లు స్పీకర్ నేడు విధానసభలో ప్రకటించారు. సభలో వివిధ పార్టీల బలాబలాలు ఈ క్రింది విధంగా ఉంటాయి. కాంగ్రెస్ 242, సి పి ఐ 8 ఎస్ పి డి 7. ఎన్.డి.ఎస్ -6 పి ఎస్ 6. పి.డి. 8. మజిస్. 2. ఆర్ పి ఐ -1 సి. పి.ఎం. 1. ఇండిపెండెంట్లు. 11. ఒక స్థానం ఖాళీ ఉన్నది.

సఖాలిన్ ప్రాంతంలో చమురు అన్వేషణపై రష్యా-జపాన్ ఒప్పందం

టోక్యో, జనవరి 29 (ఎ ఎస్ పి)

సఖాలిన్ ప్రాంతంలో చమురు, సహజ వాయువు అన్వేషణ కార్యక్రమానికి వచ్చే పెట్టుబడులు మేరకు సహాయానికి సంబంధించిన ఒప్పందంపై జపాన్, రష్యా నిన్న అక్కడ సంతకాలు చేసాయి.

జపాన్, రష్యా, అమెరికాలు సమిష్టిగా ఆ అన్వేషణ కార్యక్రమాన్ని నిర్వహించవలసి వున్నది అయితే, అమెరికా పాల్గొనే విషయంపై అమాయి దేశాలమధ్య ఇంకా చర్చ జరగవలసి వున్నది.

గవర్నర్ ప్రసంగంపై విధానసభ చర్చలో ప్రతిపక్షాల సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జనవరి 29

రోజురోజుకు పెరుగుతున్న నిరుద్యోగం అధికధరలు సర్వత్రా వ్యాపిస్తున్న అవినీతిని నిర్మూలించడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని గవర్నర్ ప్రసంగంపై చర్చ సందర్భంగా నేడు రాష్ట్రవిధానసభలో కమ్యూనిస్ట్ నాయకుడు వి శ్రీకృష్ణ ఉదిత రావు కోరారు.

గవర్నర్ ప్రసంగంపై అభినందనలు తెలిపే తీర్మానంమీద నేడు విధానసభలో కాంగ్రెస్ సభ్యుడు పి పుల్లారెడ్డి చర్చను ప్రారంభించారు అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు శ్రీకృష్ణ, మరో ప్రతిపక్ష సభ్యుడు సి పి కె రావు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించలేక పోతున్నదని విమర్శించారు.

విద్యుచ్ఛక్తి కొరతను అధిగమించామని వ్యవసాయంలో చాలాఅభివృద్ధి సాధించామని ప్రసంగం 60 లక్షల ఎకరాలలో అరి సేద్యం జరుగుతున్నదని బాగార్జున సాగర్, శ్రీశైలం మహాత్మాగాంధీ యలను ఉద్దేశించి ఇంకొక పదిలక్షల ఎకరాలకు సేద్యపునీటి సౌకర్యాన్ని కలిగించవచ్చని శ్రీ పాగపుల్లారెడ్డి (కాం) అన్నారు

విద్యారంగంలోకూడా గణనీయమైన అభివృద్ధిని సాధించామని కేంద్ర విశ్వవిద్యాలయం స్థాపనకు చర్యలుతీసుకుంటున్నారని వరంగల్ గుంటూరులలో రెండు విశ్వవిద్యాలయాలు ఏర్పడే అవకాశం ఉన్నదని వట్టి విద్యాసంవత్సరంముందు మరికొన్ని పోను గార్డుయేట్ కేంద్రాలను ఏర్పాటుచేస్తారని ఆయన అన్నారు

తాలూకాస్థాయిలో తెలుగును అధికార భాషగా వినియోగిస్తారని వట్టి జగన్నాథరావు నేపథ్యంలో తెలుగు మహాసభలు రాజధానిలో ఏర్పాటు చేస్తున్నారని తెలుగు సంబంధిత పుస్తకాలు ఇవ్వడం కొంతగడువని పుల్లారెడ్డి అన్నారు

షెడ్యూల్డు కులాలు వెనుకబడిన తరగతుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు

హెచ్. సత్యనారాయణ (కాం) గవర్నరు అభినందనలు తెలిపే తీర్మానాన్ని బలపరిచారు ముఖ్యమంత్రి రాష్ట్రపతి

(మిగతా 2వ పేజీలో)

శిలలను వజ్రాలుగా మార్చే పద్ధతి

న్యూఢిల్లీ జనవరి 29 (పి టి ఐ)

శక్తివంతమైన పేలుడు పదార్థాలను ఉపయోగించడంద్వారా గ్రాఫైట్ శిలలను వజ్రాలుగా మార్చే పద్ధతిని శాస్త్రవేత్తలు కనుగొన్నారు.

ప్రస్తుతం గ్రాఫైట్ శిలలు వజ్రాలుగా మారడానికి వేలకొద్దీ సంవత్సరాలు పడుతుంది అదివరకు మాన్మ్ స్థ్రేలియా శాస్త్రవేత్తలు అప్పుడప్పుడు వజ్రాలను సృష్టించారు.

కాస్మోస్ లో రష్యా శాస్త్రవేత్తలు కొందరు లోహ పదార్థాలు కలిపి ఉండటంలో ఉష్ణోగ్రతలో వజ్రాలను తయారు చేయగలరని ఆయన సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆర్. ఎ ఇయోనోవ్ తెలిపారు.

అయితే వజ్రాలను తయారు చేయడంలో తాము ఇంకా కృతకృత్యులు కాలేకపోయామని, ప్రస్తుతమే వజ్రాలను తయారు చేయడానికి ప్రభుత్వం ఆర్థికసహాయం అందిస్తే ఈ పద్ధతి ఉపకరించ గలదని తెలిసినదని ఆయన అన్నారు

9ఆర్డినెన్సుల ప్రతులు విధానసభకు సమర్పణ

హైదరాబాద్, జనవరి 29 (పి టి ఐ)

తొమ్మిది ఆర్డినెన్సుల ప్రతులను నేడు రాష్ట్ర విధానసభ బల్లపై ఉంచారు విధానసభ గత సమావేశాలు ముగిసిన అనంతరం జారీ అయిన ఆర్డినెన్సులను జారీచేసారు 1) గుర్రపు పందాలు, పందెం ఒడే చదరంపై పన్ను. 2) వినోదం పన్ను. 3) రిజర్వు అటవీ భూముల 4) కృష్ణా గోదావరి డెల్టా కాలాల డైయినేజ్ సెస్సు. 5) బాణిజ్య పంట లపై పన్ను. 6) మాగాణి భూములపై అదనపు భూమిశిస్తు. 7 మునిసిపాలిటీలు 8) గుంటూరులోని పెద్దినేటి విద్యాసంస్థలు 9) అవాహరీలాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ తొమ్మిది ఆర్డినెన్సులు సంబంధించిన అరి వస్తువులని

తిరుపతి దేవస్థానం ట్రస్టుబోర్డు ప్రతిపాదనకు ప్రభుత్వ నిరాకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 29

తిరుమలతిరుపతి దేవస్థానం ట్రస్టుబోర్డును స్వయంపాలన సంస్థగా చేయాలనే ప్రతిపాదనను నిరాకరించిన రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి పాయాలను రాష్ట్ర ప్రభుత్వం బలపరిచింది

రాష్ట్ర విధాన పరిషత్ ప్రశ్నల సమయంలో దేవాదాయశాఖ మంత్రి సాగిసూర్యనారాయణరాజు ఈ విషయాన్ని తెలిపారు. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు రోడ్డు రవాణా సంస్థలకువలెతిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టు బోర్డును స్వతంత్రమైన ప్రతిపత్తిని కల్పించాలని ఈ విషయమై ప్రత్యేకంగా గవర్నర్ కు విజ్ఞప్తి చేయాలని జూన్ 11 వ తేదీన జరిగిన ట్రస్టుబోర్డు ఒక తీర్మానంద్వారా కోరగా దేవాదాయశాఖ మంత్రి తీర్మానాన్ని పరిశీలించిన మీదట ఈ ప్రతిపాదన ఆమోదనీయం కాదని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారికి తెలియ చేశారని మంత్రి సాగిసూర్యనారాయణరాజు తెలిపారు.

దేవాదాయశాఖ మంత్రి వ్యక్తంచేసిన అభిప్రాయాలతో ప్రభుత్వం ఏకీభవిస్తున్నదని పి. రాజగోపాలనాయుడుకు మంత్రి తెలియ చేశారు.

హిమాచల్ ప్రదేశ్‌లో తిరిగి భూప్రకంపనలు

సిమా జనవరి 29 (పి టి ఐ)

ఇటీవల తీవ్ర భూకంపానికి గురి అయిన హిమాచల్ ప్రదేశ్ ప్రాంతాలలో నేడు ఉదయం తిరిగి భూమి కంపించినట్లు వార్తలందినవి ఆ ప్రాంతమంతటా హిమపాతం తీవ్రంగా ఉన్నది.

చౌకడిపోల ద్వారా పంపిణీకి లెవీ ధాన్య సేకరణ అనివార్యం

అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జనవరి 29

రైతులు పండించి ఇతరయులవద్ద లెవీ సేకరించి నిధాన్యాన్ని సమర్థవంతంగా సాగిచేయగలదని బోకడినోల నూపరి బజార్లద్వారా సేదవరాలకు సరియైన పద్ధతిలో పంపిణీకి అదే ఇతమనూర్గంగా కన్పిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు విధానసభలో ప్రశ్నోత్తరాల సమయంలో జోక్యం చేసుకుని పలికారు

రైతులదగ్గరనుండి ఇన్ని ధాన్యమంతా తీసుకోవలసిందే అన్నట్లు అవసరమైనంత ధాన్యం పోను మిగిలినది మార్కెటే లెవీద్వారా సేకరిస్తున్నామని అతిశయంగా నిజంలేదు పెద్దరాష్ట్రమాత్రం సహించేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

ఒకవేళ పౌరసరఫరా దుకాణాలద్వారా బియ్యం పంపిణీ ఉచితమా స్వేచ్ఛామార్కెట్టులో అధికధరలకు బియ్యం అమ్ముకొని సొమ్ము పూడ్చుకోవడానికి మిల్లర్లకు సహాయపడుతూ ప్రభుత్వం ద్వంద్వ విధానములను అనుసరిస్తున్నదన్న ప్రతిపక్షీయుల విమర్శకు ఆయన సమాధానం చెబుతూ ఇప్పుడిలాగే మనసోమార్గాంతరం కలదని ముఖ్యమంత్రి అన్నారు

కార్డుకు 30కిలోల చొప్పున బియ్యం సరఫరాచేయాలని సభ్యులు కోరుతున్నారు లెవీధాన్యం సేకరించకపోతే ఎక్కడనుండి బియ్యం సరఫరాచేసేదని ఆయన ప్రశ్నించారు విషయాలను పూడ్చుకోవడానికి స్వేచ్ఛామార్కెట్లో అమ్ముకోవడానికి మిల్లర్లకు అనుమతిఇవ్వడం సమంజసమేనని ఆయన ప్రభుత్వ విధానాన్ని సమర్థించారు

లెవీ లేలేనిన తర్వాత కూడా రైతులు గానీ మిల్లర్లుగానీ ఎక్కడపడితే అక్కడ అమ్ముకోవడానికి వీల్లేదని కనుక అవసరాలపోను మిగిలిన నిల్వలను ప్రకటించిన వెంటనే ప్రభుత్వం ఆదేశించిన మేరకు అమ్మి తీరవలసిందేనని ఆయన అన్నారు

ఆహారధాన్యాల లావాదేవీలు ప్రభుత్వం చేపట్టడంలో అనేక చిక్కులున్నాయని ఆయన అన్నారు

శ్రీ వి శ్రీకృష్ణ (సి.పి.ఐ) శ్రీ ఎస్ శ్రీనివాసులురెడ్డి (ఎస్ డి ఎస్) శ్రీ జి కాశీ (మార్క్సిస్ట్) శ్రీ సి నరసింహారావు (ఇండి) ప్రభుత్వద్వంద్వవిధానాన్ని విమర్శించారు ప్రధాన పక్షాలు సివిల్ సప్లయ్ గోదాం మంత్రి శ్రీ జలగం వెంగళరావు సమాధానం చెప్పారు.

కలకత్తా సమీపాన ట్రెయిన్ ప్రమాదంలో పలువురికి గాయాలు

కలకత్తా జనవరి 29 పి టి ఐ

పశ్చిమబంగా సేవన్ సమీపాన ఆగి వున్న లోకల్ మెయిన్‌ను డార్జిలింగ్ మెయిల్ ఢీకొన్న పలువురు గాయపడ్డారు నేటి తెల్లవారు జామున ఈ ప్రమాదం సంభవించినట్లు తెలియ వచ్చింది

అదనపు భూమిశిస్తు బిల్లుపై సెలెక్ట్ కమిటీ నివేదికలు సమర్పణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 29

ఆంధ్రప్రదేశ్ భూమిశిస్తు అదనపు పన్ను బిల్లు ఆంధ్ర పంజాబ్ ప్రభుత్వ సభ్యుల బిల్లుపై సెలెక్ట్ కమిటీల నివేదికలను ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు అసెంబ్లీకి సమర్పించారు

సవరణ చట్టం రద్దు చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ బిల్లు ప్రవేశపెట్టారు. ఈ చట్టం ప్రకారం వ్యవసాయ భూములపై పన్ను విధించాలని సెలెక్ట్ కమిటీ నిర్ణయించినది

రాజీనామా చేయడం వల్ల ఖాళీ అయిన స్థానాలకు ఎన్నికలు జరపకుండా ఈ పన్ను విధించాలని సెలెక్ట్ కమిటీ నివేదించినది

ఈ సిఫార్సులు మేరకు అదనపు పన్నులు ఎత్తివేయాలని గవర్నర్ కు ఆంధ్ర నెన్నులను జారీ చేసిన విషయం పాఠకులకు విదితమే

ప్రభుత్వ ధాన్య సేకరణ విధానంపై విధాన సభలో ప్రతిపక్షసభ్యుల విమర్శ

హైదరాబాద్, జనవరి 29 (పి టి ఐ)

ఆహారధాన్యాల విషయంలో ప్రభుత్వం ద్వంద్వ విధానాన్ని అనుసరిస్తున్నదని, ఆహారధాన్యాల విక్రయంలో బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టవేసామని ఈ పద్ధతులంటూనే మిలలనుండి నిర్బంధంగా బియ్యాన్ని సేకరిస్తూ బ్లాక్ మార్కెటింగ్‌కు పెంచుతున్నదని నేడు విధానసభ ప్రశ్నోత్తరాలలో ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు

ప్రభుత్వం మిల్లుల నుండి నిర్బంధంగా బియ్యాన్ని సేకరిస్తున్నందున అవి ఆ బియ్యాన్ని పూడ్చుకోవడానికి బ్లాక్ మార్కెట్‌లో విపరీత ధరలకు విక్రయిస్తున్నాయని ఆరోపించి ప్రభుత్వం ప్రకటించిన ధరకు సేకరణ మిల్లు లేవీ, సేకరణ ఉత్పత్తి, 1972 అంధ్ర ప్రదేశ్ బియ్యం సేకరణ (లేవీ) ఆర్డినెన్సులు సరిగా అమలుగావడంలేదని తెలిపారు.

ఎస్.ఎం. జాన్ (సి.పి.ఐ) ప్రభుత్వం ఆహారధాన్యాల సేకరణ మిల్లు లేవీ, రైతుల ద్వారా 1967 ఆంధ్ర ప్రదేశ్ బియ్యం సేకరణ లేవీ సేకరణ ఉత్పత్తి, 1972 ఆంధ్ర ప్రదేశ్ సరి ధాన్య సేకరణ (లేవీ) ఆర్డినెన్సుల కింద సేకరణ జరుగుతున్నదని తెలిపారు.

ఎస్.ఎం. జాన్ దేవిన ద్వారా మిల్లుల నుండి బియ్యం సేకరణను అపివేయలేదని ఆయన తెలిపారు.

నేడు స్వాతంత్ర్యోద్యమ అమరవీరుల సంస్మరణ దినం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జనవరి 29

స్వాతంత్ర్యోద్యమ అమరవీరుల సంస్మరణదినం, సర్వత్రా రేపు పగలు 11 గంటలకుండే 2 నిముషాలపాటు మౌనం పాటించడంద్వారా అంధ్రప్రదేశ్‌లోని ప్రజలు తమ స్వాతంత్ర్యోద్యమ వీరులకు నివాళులు అర్పించనున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు, పరిశ్రమలు, వ్యాపార సంస్థలు పనిచేయకుండా ఆపివేయడం జరుగుతుంది. ఈ సంగతి ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ తెలియజేశారని ముఖ్యమంత్రి తెలిపారు.

జస్టిస్ షెల్వర్ కూలి ముగ్గురి దుర్మరణం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
సికింద్రాబాద్ జనవరి 29

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నివాసి ఎం. జి. జస్టిస్ షెల్వర్ కూలి ముగ్గురు దుర్మరణం చెందడానికి కారణమైన లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడు. ఇప్పటికి పలువురు గాయపడ్డారు. ఈ ప్రమాదం మారేడుపల్లి ప్రాంతంలో జరిగింది. గాయపడిన వారిని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం గురించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

కేరళ తరహా మిశ్రమ మంత్రివర్గాల ఏర్పాటుకు అదను కాదు:

సి.పి.ఐ. మహాసభలో ప్రతినిధుల సూచన

విజయవాడ, జనవరి 29 (పి టి ఐ)

కేరళలో మాదిరిగా మిశ్రమ మంత్రివర్గాలు ఏర్పడాలని కోరడానికి అదను కాదని భారత కమ్యూనిస్టుపార్టీ పదవ మహాసభ ప్రతినిధులు వాయత్యాన్ని పొడ్చరించినట్లు తెలిసింది

జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపై జాతీయ కౌన్సిల్ రూపొందించిన మూడు యిదా తీర్మానాలపై చర్చ సందర్భంలో ఈరీ పొడ్చరించినట్లు తెలిసింది

కాంగ్రెస్‌పార్టీలో ప్రజాస్వామిక శక్తులు ఆయారాష్ట్రాలలో బాగా బలపడి అధికార సాధనలోనికి వచ్చిన తర్వాత మిశ్రమ మంత్రివర్గాలు ప్రతిపాదన చేయవచ్చునని అప్పుడు భారతకమ్యూనిస్టుపార్టీ కాంగ్రెస్‌లోని ప్రగతిశీల ప్రజాస్వామిక శక్తులు ఇతర జాతీయ ప్రజాస్వామిక పార్టీలు శక్తులు కలిసి ఐక్యసంఘటన ప్రభుత్వాలు ఏర్పాటుచేయడం సాధ్యపడగలదని ప్రతినిధులు అభిప్రాయపడారు

దర్శలో పాల్గొన్నవారిలో శ్రీయుతులు సత్యపాల్ డాంగే, అనంతరిసింగ్ మల్హోత్రా (పంజాబ్) సుశీల్ మెహతా (గుజరాత్) జగన్నాథ్‌సర్కార్ (బీహార్) అజయిదాస్ గుప్త, విశ్వనాథ్ ముఖర్జీ (పశ్చిమ బెంగాల్) రమేష్‌సిన్హా (యు.పి.) కమలేశ్వర్ పండిత్ (హిమాచల్ ప్రదేశ్)

పార్టీ చైర్మన్ శ్రీ డాంగే పత్రికా విలేకరులతో మాట్లాడుతున్నప్పుడు కేరళ పద్ధతి మిశ్రమ మంత్రివర్గాలగురించి ప్రశ్నించారు. ఎటి పరిస్థితిలోనూ తమ పార్టీ ఇట్టి మంత్రివర్గాలను కోరడం లేదని అక్కడ కాలేపింది మౌలిక అవగాహన అని ఆయన అన్నారు.

కేంద్రంలో అది మిశ్రమ మంత్రివర్గం ఎప్పుడు ఏర్పడవచ్చునని పశ్నించగా మారుతుంటే మేము సిద్ధంగా ఉన్నామని అయితే అది కనీస కార్యక్రమం పాతపడ్డ గా ఏర్పడాలని దేశంలో నివసిస్తున్న ప్రతి వ్యక్తులకు ఇయన సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అది పెంచకోవాలని ఆయన అన్నారు

పగతిశీల కాంగ్రెసు బాడులతోపాటు మనవ ప్రజాస్వామిక శక్తులతో ఐక్యతను ప్రతిపాదించిన కొచిన్ మహాసభ తీర్మానం సత్ఫలితాలు చిచ్చినదని ఆ విధానాన్ని కొనసాగించాలని విజయవాడ మహాసభ నిర్ణయించింది

పశ్చాత్తలో చాలాకాలంగా కాంగ్రెసులో వుంటున్న వ్యవసాయ కూలీవర్గం ఇప్పుడు భారత కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం కిందకు వస్తున్నారని అక్కడి ప్రతినిధులు తెలిపారు

బీహార్‌లో హింస దౌర్జన్యాలకు దిగిన జయ ప్రకాశ్ అనుయాయుల్ని పతిపక్షంలో పగతి నిరోధక సమ్మేళనాన్ని పరిహరించడం సి పి ఐ కాంగ్రెస్ ఐ క్యకృషి ద్వారానే సాధ్యపడగలదని కూడా పతినిధులు పేర్కొన్నారు.

సామాన్య ప్రజల కోర్కెల్ని తీర్చనందే మితవాద అభివృద్ధి నిరోధక శక్తులసవాలు నెదుర్కోవడం సాధ్యపడదని అభివృద్ధి వ్యతిరేకులను ఎదుర్కొంటూనే, కాంగ్రెస్ పక్షాల్లో ప్రజాస్వామిక తర్కంతో ప్రతిపక్షాలు ఐక్యత సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడవలసి వున్నదని ప్రతినిధులు అభిప్రాయపడారు

పార్టీ చైర్మన్ శ్రీ డాంగే పత్రికా విలేకరులతో మాట్లాడుతూఅమెరికా సామ్రాజ్యవాదాన్ని దేశంలోని అభివృద్ధి నిరోధక శక్తులను కలిపి ఎదుర్కోవాలని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన తప్పుడు విధానాలే ధరలు పెరిగిపోవడానికి కారణమన్నారు. తక్కెడ, అట్టల పరిశ్రమల్ని జాతీయం చేయాలని కోరారు.

గత కొద్దిమంది పంచవర్షాలలో కేంద్ర ప్రభుత్వం ఏమీ చేయలేదన్న జె పి ఉద్యమ ఆయన ప్రసంగాలూ ఆయన మాత్రమే కాకుండా కార్మికవర్గ పోరాట

(మిగతా 2వ పేజీలో)

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో ఘర్షణపై కౌన్సిల్‌లో వాగ్వివాదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 29

గత పోలీసుదారుడు కాంగ్రెస్ శాసన సభా పార్టీ సమావేశంలో జరిగిన గిలబా ఘర్షణగురించి విధానపరిషత్తులో జనసంఘ సభ్యుడు శ్రీ వి. రామారావు నేడు బాబుదా తీర్మానం తీసుకోవడానికి వివరణయత్నం చేసారు

ఈ గర్షణలో విధాన పరిషత్తుసభ్యులందరు సభ్యులు గాయపడ్డారని ఆయన చెప్పారు దోషులను పోలీసులు అరెస్టు చేయకపోవడంవల్ల ప్రజల మనస్సులో తీవ్ర ఆందోళన చెలరేగుతున్నదని ఆయన అన్నారు

అది పార్టీ వ్యవహారమేకాని, ప్రభుత్వం కలిగిన వివరణంకాదు కాబట్టి ఈ తీర్మానాన్ని తాను అనుమతించలేనని శ్రీ రామారావు సభాధ్యక్షుని తిరిగి అభ్యర్థించినప్పుడు కాంగ్రెస్ సభ్యులు ఆ యన పై (రామారావును) మాటలతో దాడి చేయడానికి పయత్నించారు తీర్మానానికి అనుమతి లభిస్తే ఇవ్వ అయిన తన అభిప్రాయాలు వ్యక్తంచేయడానికి వీలులేదని వారు వాదించారు ఈ తీర్మానానికి అనుమతి లభించకపోతే సభాధ్యక్షుని నిర్ణయాన్ని ఉల్లంఘించడానికి సభ్యులకు అధికారమున్నదని ప్రతిపక్షసభ్యులు వాదించారు

దీనితో శ్రీ రామారావుకు తన అభిప్రాయాలు తెలపడానికి అధ్యక్షుడు రెండు నిమిషాల వ్యవధినిచ్చారు. కాంగ్రెస్ దళిత పరిస్థితి నివేదికలో జనాభా నాధారపడుతున్నదని జనసంఘ సభ్యుడు అన్నారు క్రమినిలా ప్రవర్తనం, ప్రయోజనం లేదా ప్రభుత్వ స్థానంలో జరిగే ఘర్షణలకు శాసన సభ్యులు లేదా ఇతరులమధ్య జరిగే గర్షణలకు భేదమేమీలేదని ఆయన వాదించారు రెండువర్గాలు గర్షణపడ్డాయి ఈ గర్షణలో విధానపరిషత్తుకు చెందిన ఇద్దరు సభ్యులు శ్రీ టి. గోవిందసింగ్, శ్రీమతి కమల కుమారి గాయపడ్డారు. ఇంత జరిగినా పోలీసులు పట్టించుకోకుండా పుచ్చారని శ్రీ రామారావు విమర్శించారు

ఇనుప చెప్పులు కొట్టారని శ్రీ గోవిందసింగ్ చేసిన ప్రకటన, తన చేతికి బాకికి దెబ్బతగిలినదంటూ మహిళా సభ్యురాలు చేసిన ప్రకటనకు సంబంధించి కొన్ని ప్రతికలలో వచ్చిన వార్తలను ఆయన (రామారావును) మాటాడకుండా విరోధించడానికి యత్నించారు. "ఒక శాసన సభ్యునిపై కొట్టవచ్చునా? ఈ దృశ్యంచూసూకూడా పోలీసులు ఎలాంటి చర్యగైకొనకపోవడం సబబేనా? అయన ప్రశ్నించారు.

ఈ విషయం గురించి సవివరంగా ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని శ్రీ వి పి రాజగోపాలరావు కోరారు

జనసంఘ సభ్యునికి, కాంగ్రెస్ సభ్యులకు వాగ్వివాదం జరుగుతున్న ఒకదశలో అర్థిక మంత్రి శ్రీ పి రంగారెడ్డి జోక్యం కలిగించుకుని మాట్లాడారు

సభకు కొన్ని విధానాలు ఉన్నాయని, వాటిని అనుసరించి ఒక పార్టీ అంతరంగిక వ్యవహారాన్ని మరో పార్టీ లేవదీయడానికి వీలులేదని సభా నాయకుడు శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు అన్నారు.

డేనిష్ మంత్రివర్గం రాజీనామా

కోపెన్ హాగెన్, జనవరి 29 (ఎ ఎఫ్ పి)

సోవిల్ డెమాక్రాట్ పక్షం పక్షాన పెట్టిన అవిశ్వాస తీర్మానం సిగ్గుడతో పార్టీలోగ వాయకత్వానికల దెన్మార్క్ మంత్రివర్గం నిన్న రాజీనామా చేసింది

బిల్లులు సెలెక్ట్ కమిటీ పరిశీలనలో ఉండగా ఆర్డినెన్సుల జారీపట్ల నిరసనగా అసెంబ్లీనుండి ప్రతిపక్షాల వాకౌట్

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 29

మూడుబిల్లులు సెలెక్ట్ కమిటీ పరిశీలనలో ఉండగా ఆర్డినెన్సులు జారీచేయడంద్వారా ప్రభుత్వం సభా హక్కులను భంగం కలిగించినదని ప్రతిపక్ష సభ్యులు వాదించారు ఈ హక్కులతీర్మానాలను నుండి దర్శకు స్వీకరించి అతరువాత ఆర్డినెన్సుల ప్రతులను సభ బల్లపై ఉంచడానికి అనుమతించాలని వారన్నారు.

తొమ్మిది ఆరినెన్సుల ప్రతులు సభ బల్లపై ఉంచే అంశం స్వీకర్ ప్రస్తావించగానే ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సి ఎం కె రావు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీశారు సెలెక్ట్ కమిటి పరిశీలనలో ఉన్నఅంశాలు, ఆరినెన్సులలోని అంశాలు ఒకటేనని పేర్కొంటూ ఆర్డినెన్సులను సభ బల్లపై ఉంచడానికి అభ్యంతరం వెప్పారు.

ఆర్డినెన్సులు జారీ చేయవలసినంత అత్యవసరం మేమీలేదని శ్రీ కె రంగారావు శ్రీ ఎ శ్రీరాములు అన్నారు

ప్రజాస్వామిక, పార్లమెంటరీ సాంప్రదాయాలను, ప్రభుత్వం "కాలదన్ని" కొట్టివేసదని శ్రీ ఎన్ శ్రీనివాసులురెడ్డి ఆరోపించారు ప్రభుత్వం నిరంకుశ విధానాలను అవలంబిస్తున్నదని విమర్శించారు ఈ బిల్లులను ఆమోదించడానికి తీవ్రకాలం సమావేశాలు ఆరవ ఉండవలసినదన్నారు ఈ విధంగా ఆరినెన్సులు జారీచేయడం సాంకేతిక కమిటి పరిశీలన ప్రక్రియకు తగిన అంశమని ఆయన అన్నారు

ఆర్డినెన్సులు జారీ చేయవలసినంత అత్యవసరం మేమీలేదని శ్రీ కె రంగారావు శ్రీ పి. ఆర్థవరెడ్డి అన్నారు.

సభ్యుల నోటీసులిచ్చిన హక్కుల తీర్మానాలు తిరుగాక చర్చకు రావచ్చునని స్పీకర్ శ్రీ దశరథరామిరెడ్డి అన్నారు. ఆర్డినెన్సుల ప్రతులు సభబల్లపై ఉంచడం హక్కుల తీర్మానాలు పరిశీలన అనేవి రెండు వేర్వేరుఅంశాలని ఆయనఅన్నారు.

బిల్లుల సెలెక్ట్‌కమిటి పరిశీలనలో ఉన్నప్పుడు అని సభ అధికార పరిధిలోనివని దానిపై ఉండకూడదని ఎవరు అంటారు? ఉండకూడదని శ్రీ పి పుల్లారెడ్డి అన్నారు ఆర్డినెన్సుల ప్రతులను సభ బల్లపై వుంచడానికి శ్రీ వి శ్రీకృష్ణ శ్రీ ఎం ఓంకార్ కూడా అభ్యంతరం చెప్పారు ఈ ఆరినెన్సులు జారీ చేయడమే ప్రభుత్వ విరోధం

(మిగతా 2వ పేజీలో)

ఆంధ్రగ్రామోద్యోగుల ఉద్యమం విరమణ

హైదరాబాద్, జనవరి 29 (పి.టి.ఐ)

మూడునెలలుగా సాగిస్తున్న పనిమానివేత ఉద్యమాన్ని ఆంధ్రప్రాంత గ్రామోద్యోగులు విరమించినట్లు, వారి సంఘం నేడు రాష్ట్ర రెవెన్యూమంత్రికి సమర్పించిన వినతిపత్రం పేర్కొంటున్నది

ఈ వినతిపత్రం సంగం అధ్యక్షుడు శ్రీ డి సత్యనారాయణ అధ్యక్షుడు శ్రీ డి వాగీశ్వరరావు సంతకాలు చేశారు

"గ్రామోద్యోగుల సమస్యలపై ప్రభుత్వం చేసిన వాగ్దానాలదృష్ట్యా" మెంబరుగా ఉద్యమం విరమించాలని నిర్ణయించుకొన్నట్టు ఆ వినతిపత్రం పేర్కొంటున్నది.

ఉద్యమ కాలాన్ని డ్యూటీపై వున్నట్టుగా పరిగణించాలని ఉద్యమ సంతో పాల్గొన్న గ్రామాధికారులపై కక్షసాధింపు చర్యలు తీసుకోనవలదని ఈ వినతిపత్రంలో వారు కోరారు

విశాఖలో ఉత్తర రాష్ట్రాలకు చెందిన దొంగల ముఠా అరెస్టు

విశాఖ

పంచాంగం

గురువారం - జనవరి 30

స్వస్తిశ్రీ శాంతిదాయక ఆనందనామ సంవత్సరం పుష్యబహుళ తదియ ఉదయం గం 9.30 నిముల వరకు తదుపరి చవితి రాత్రి 12 గంటలకు మరుసటి సూర్యోదయాత్పూర్వం గం 6.17 నిముల వరకు తర్వాత పంచమి పుష్య సాయం గం 4.48 నిముల వరకు తర్వాత ఉత్తర నక్షత్రం రాత్రి గం. 11.18 నిముల తుదివరకు 12.46 నిముల వరకు

ఉదయము ప్రయాణము మంచి ఉద్యోగ ప్రయత్నములకు మంచి

మధ్యాహ్నం పాయం. ప్రయాణములు ఏ కొంత ప్రయత్నములకు మంచి కాదు కీడాగ సంబంధ వివాదములు ఐహారంగసరళ మంచివ్రతములు నీయశాలపు

వ్యాపార రంగం:. వెండిబంగారములు సొత్తులు, షేరు యధాప్రకారముగా నుండును నూనెలు, నూనె గింజల ధర తగ్గును ప్రతి జనవరి ధర హెచ్చును

ఆంధ్రభూమి

గురువారం, జనవరి 30

అసలు స్వరూపం

కేంద్రలోనూ రాష్ట్రంలోనూ కేరళ మాదిరి ప్రభుత్వాలు కావాలనికోరే కాంగ్రెస్‌వాదులు ఎందరు టారు? కేరళ మాదిరి ప్రభుత్వం అంటే ముస్లిం లీగ్, కమ్యూనిస్టుపార్టీ (సి పి ఐ), కాంగ్రెస్ కలసి ఏర్పాటు చేసుకొన్న మిశ్రమ ప్రభుత్వం:- ఇందులో ఒక మతం ముద్ర వేసుకున్న పార్టీ, మరొక మత "సెక్యులర్", ప్రజాస్వామిక పార్టీ, మూడవది శ్రామికవర్గ నియంతృత్వానికి పాటుపడే పక్షం:- ఇవి మూడూ ఏకమై ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకొన్నాయి:- వారువారి లాంటి అభ్యుదయ కాంగ్రెస్‌వాదులకు ఇటువంటి ప్రభుత్వాలు నచ్చినప్పటికీ, వీటినిగురించి పజలు ఏమనుకొంటారు? ఇదివేరే రచ్చ ఐండమీద చర్చించుకొనవలసిన విషయం కాదు:- కాంగ్రెస్‌వాదులు అటోఇటో నిర్ణయించుకోవలసిన పరిస్థితి ఇప్పుడు వచ్చింది:- ప్రస్తుతం విజయవాడలో జరుగుతున్న కమ్యూనిస్టుపార్టీ పదవ మహాసభ ఇందుకు సంబంధించిన వ్యూహాన్ని రూపొందించింది:- మహాసభలలో మాటాడిన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాజేశ్వరరావుగారు సెంటల్ సెక్రటేరియట్ సభ్యుడు శ్రీఎన్. కె కృష్ణన్‌గారు కేరళ పభుత్వం యాపద్ధతికి మార్గదర్శకమైందన్నారు:- కాంగ్రెస్ గుత్తేదారీ పాలనకు, మితవాద అభివృద్ధి నిరోధకులకూ ప్రత్యామ్నాయం చూపించిందన్నారు:- కమ్యూనిస్టుపార్టీవారి ఈ విధాన పకటనమీద కాంగ్రెస్‌వాదుల అభిప్రాయమేమిటి? పార్టీ సమావేశాల విశేషాలను గురించి పతిత విలేకరులకు వివరిస్తూ మోహన్ సింగ్‌గారు కాంగ్రెస్ ప్రభుత్వాల పట్ల తమ వైఖరిఏమిటో మూడు అంశాలుగా వివరించారు:- 1 కాంగ్రెస్ పభుత్వం విఫలమైందనుకు. కేంద్రంలోనూ రాష్ట్రాలలోనూ కాంగ్రెస్ పభుత్వాలు మారాలని కమ్యూనిస్టు పార్టీ విశ్వసిస్తున్నది:- 2 మితవాద అభివృద్ధి నిరోధకులనే దుష్టశక్తులు ఇప్పటి కాంగ్రెస్ పభుత్వాల స్థానే అధికారంలోకి రాకుండా జాగ్రతపడాలి:- 3 కేరళలో మాదిరి ప్రభుత్వాలను దేశం అంతటా ఏర్పాటు చేయడమనే జాతీయ అవసరాన్ని తీర్చాలని సి పి ఐ వాంఛిస్తున్నది.

అత్యంత సర్దుపాటైన కార్యక్రమమిది:- కాంగ్రెస్‌ను అధికారంనుండి తొలగించాలన్నది సి పి ఐ తుదిలక్ష్యం:- కాంగ్రెస్ సరసనుండి అధికారందక్కించుకోవాలన్నది తక్షణలక్ష్యం:- ఒకసారి అధికారం యంత్రాంగంలోకి తొంగిచూడనిస్తే మొత్తం వాసగతం చేసుకొనగలమన్న నమ్మకం కమ్యూనిస్టులకు ఉంది:- కాంగ్రెస్ భయపడిపోకుండా, కృష్ణన్‌గారు తమ ప్రసంగంలో కాంగ్రెస్‌తో బలవంతంగా మిశ్రమ మంత్రివర్గాలు ఏర్పాటుచేయాలనడం తమఅభిమతం కాదన్నారు:- ప్రభుత్వంలోకి రావాలనే తహతహకూడా లేదన్నారు:- ఇలా అంటూనే కేరళలో లాంటి మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పడితేనే దేశానికి మంచిదన్నారు:- అనేక రాష్ట్రాలలో అటువంటి ప్రభుత్వాలు ఏర్పడేటందుకు కావలసిన పరిస్థితులను సృష్టించాలని సి పి ఐ వ్యూహం:- అంటే అర్థమేమిటి? మిశ్రమ ప్రభుత్వాల ఏర్పాటుకు మార్గం ఒప్పుకొనకపోతే అందుకు కావలసిన పరిస్థితులు కల్పిస్తామనేకదా? కృష్ణన్‌గారు ఇక్కడ అడుగు ముందుకు వెళ్లి కేంద్రంలోగాని రాష్ట్రాలలోగాని ఏర్పాటయ్యే ఇటువంటి ప్రభుత్వాలలో వామపక్ష పక్షాస్వామికి వర్గాలవారీ ఉంటారన్నారు:- మితవాద అభివృద్ధి నిరోధకులకు మట్టుకు తగిన గుణపాఠం నేర్పుతారట:-

ఇంతకూ ఎవ్వరి మితవాద అభివృద్ధి నిరోధకులు:- సి పి ఐ ని వ్యతిరేకించేవారంతా వారి దృష్టిలో అభివృద్ధి నిరోధకులే:- కాంగ్రెస్‌వాదులు గమనించవలసిన సత్యమిది:- దేశంలో ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయడానికి కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలవారు "ఫాసిస్టు అభివృద్ధి నిరోధక" కుట్రచేస్తున్నట్టు కాంగ్రెస్ అగ్రనాయకులు కొందరు గగ్గోలు పెడుతున్నారు:- భారతీయ కుటుంబాలను కొన్ని విదేశశక్తులు బలపరుస్తున్నవని కమ్యూనిస్టుపార్టీ వారితోపాటు, బాధ్యతాయుత స్థానాలలో ఉన్నకొందరు కాంగ్రెస్ పముఖులు అనేస్తున్నారు:- ఈ రకమైన ప్రచారంలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేవకాంతబరువా గారు రోజురోజుకీ మితిమీరిపోతున్నారు:- కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీలు ప్రభుత్వంలో భాగస్వాములు అవుకోవాలనే వర్గంలో శ్రీ బరువాగారు అగ్రగణ్యులు:- కాంగ్రెస్‌వారూ, కమ్యూనిస్టులూ ఇప్పుడు చెప్పుకున్నదిఒక్కటే:- ఉభయులూ కలసి మితవాద అభివృద్ధి నిరోధకుల్ని మొదటదెబ్బ తీయాలి:- మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు చేయాలి:- అందుకు ఒప్పుకొనకపోతే కాంగ్రెస్ బలవంతంగా మిశ్రమ ప్రభుత్వానికి అంగీకరించేటట్టుచేసే చిట్కాలు కమ్యూనిస్టుపార్టీకి తెలుసు:- కాంగ్రెస్ రంగు పులుముకొన్న కమ్యూనిస్టులు కాంగ్రెస్‌లో ఉండనే ఉన్నారు:- కాంగ్రెస్ నాయకులు తాము ఎటువంటి పరిస్థితులలో చిక్కుపడినదీ అర్థం చేసుకొనక ఫాసిస్టు బూచిని చూపించి ప్రజల్ని పెడతోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారు:- పార్లమెంటరీ పజాస్వామ్యాన్ని ఎవరో పాడుచేస్తున్నారని పచారంసాగిస్తున్నారు:- కమ్యూనిస్టులు చెప్పే పజాస్వామ్యానికి అర్థంలేదు:- శ్రామికవర్గ నియంతృత్వమే వారి దృష్టిలో ప్రజాస్వామ్యం:- పార్లమెంటరీ పజాస్వామ్యంమట్టుకు కాదు:- కాంగ్రెస్‌వాదులు నిజంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నాలుగు కాలాలపాటు ఉండాలని కోరుకొని మితవాద శక్తులతో పోరాడదలచుకొంటే ఎవరికి అభ్యంతరం ఉండదు:- ఐతే పార్లమెంటరీ పజాస్వామ్యానికి ఎసరు పెట్టే కమ్యూనిస్టులతో ఖుజాలుకలిపితేమట్టుకు తమ అస్తిత్వానికే ముప్పుతెచ్చుకున్నవారవుతారు:-

కుటీర, గృహ పరిశ్రమల అభివృద్ధికి మంత్రిసలహా

(ఆంధ్రభూమి పతినిధి)

హైదరాబాద్, జనవరి 29

కుటీర పరిశ్రమలను గృహ పరిశ్రమలను అభివృద్ధి చేయడ ద్వారా నిరుద్యోగాయ అల్పాదాయ కుటుంబాలు ఆదాయాన్ని పెంచుకొనడానికి తోడ్పడాలని రాష్ట్ర భారీ గ్రామ పరిశ్రమల శాఖ పరిశ్రమల మంత్రి పి జనార్దన్ రెడ్డి అన్నారు.

భారీ గ్రామ పరిశ్రమల శాఖ ఆధ్వర్యంతో 50 వేల రూపాయల పెట్టుబడితో ఏర్పరచిన అగ్గిపెట్టెల ఫ్యాక్టరీకి మంత్రి పారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి తోడ్పడ్డ దేర్మెనే కె కె రెడ్డి అధ్యక్షత వహించారు

రాష్ట్రంలో కుటీర గృహ పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడేసున్నత్వానికి మంత్రి పనిచేస్తారు గత మూడు నెలలోగా దాదాపు 36 లక్షల రూపాయల మేరకు బకాయాలను వసూలు చేసి దాని దాదాపు ఒకటిన్నర కోట్లుగల బకాయిలను తోడ్పడ్డారు ఈ పంచవర్షప్రణాళికలోగా వసూలు చేయగలరన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు

కాలక్రమ శ్రీ కె కె రెడ్డి పసంగిస్తూ సహాయంతో 62 అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలు పని చేస్తున్నాయని తోడ్పడ్డ పాలనా వ్యవస్థను అభివృద్ధి పరిచామని తెలియచేశారు

కార్మికుల కె రాజేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు

31న అలియాబాద్ రిజర్వాయర్‌కు మరమ్మతులు

హైదరాబాద్, జనవరి 29 (హి. స)

అలియాబాద్ రిజర్వాయర్‌లోనూ మేక్ పేట పభుత్వ కాలనీపని మరమ్మతు పనులు చేయనున్నందున్నట్టు ఈనెల 31న ఉదయం 8గంటలనుండి రాత్రి 8గంటల దాకా నీటిసరఫరా నిలిపివేయాలని నిశ్చయించినట్టు గా గ్రహపడి నీరు నిల్వచేసుకోవాలని హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ తెలియజేస్తున్నారు.

మేక్ పేట పభుత్వ కాలనీ హైదరాబాద్ కాలనీ పరూర్ నగర్ దిల్‌సుఖ్‌నగర్ కోర్టు పాతమేక్ పేట, దిల్ కుర్ గూడా ఆదిరాపేటపనీ కాలనీలు మారేడ్ పేట మొగలపురా పాలిందబజార్ మినార్ ఆసుపత్రి యాకుత్‌పురా దారుల్ షిఫా గుడ్డ, అమీర్‌పేట్ వగైరా ప్రాంతాలలో ఆరోజు నీటిసరఫరా నిలిపివేసారు.

కృష్ణాజిల్లామార్క్సిస్టుపార్టీ కార్యదర్శి మానికొండ సుబ్బారావు మృతి

విజయవాడ, జనవరి 29 (పిటిఐ)

పముఖ మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ నాయకుడు మానికొండ సుబ్బారావు గతరాత్రి కాటూరు గ్రామంలో మృతి చెందారు

మార్క్సిస్ట్‌పార్టీ కృష్ణాజిల్లాకార్యదర్శి అయిన సుబ్బారావు వయస్సు 55 సంవత్సరాలు

ఆంధ్రపదేశ్ పై కఠిన చర్యకైకోనే అవకాశం

బీహార్ ముఖ్యమంత్రి గఫూర్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 29 (పిటిఐ)

బీహార్ సమస్యలపై సహాయ శ్రీ జయ ప్రకాశ్ పెట్టిన దర్నా తీసుకు రావడానికి బిహార్ ముఖ్యమంత్రి అబ్దుల్ గఫూర్ నేడు ఇక్కడ పతిపక్ష నేతలతో గోష్ఠిలో పాల్గొనగా అయినా, పస్తుతం పరిస్థితి ముగిసుకుని శ్రీ జయ ప్రకాశ్ బీహార్ తిరిగి వచ్చిన గంటలోగా ఏమి చేస్తారనే దానిపై ఆ దర్నా ఆధారపడి ఉంటుందని ఆయన వివరించారు

శ్రీ జయ ప్రకాశ్ ఆమరణదీక్ష చేపట్టాలని నిశ్చయించుకుంటే ఆ దర్నా ఆపివేయడం ఇష్టంలేదని ఆయన అన్నారు పతి ఒక్కరి ఓర్పికి పరిమితి ఉంటుందని ఆయన విషయంలో ఇదే జరిగిందేమో నని వివరించారు శ్రీ జయ ప్రకాశ్ పెట్టిన ఆమరణ నిరాహారదీక్ష నిలిపివేయడానికి ఆయన అనుయాయులు పెట్టిన దర్నా తీసుకోవలసిన దశకువచ్చిందని అయన అన్నారు

శ్రీ జయ ప్రకాశ్‌ను అరెస్టు చేయకపోవడానికి అవకాశాలు లేవు ఆయనను అరెస్టు చేయవచ్చు" అని శ్రీ గఫూర్ అన్నారు

ఈ విధంగా చేయకుండానే దర్నా తీసుకోకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన పారంభించాలని నిర్ణయించినట్టు భావించాలనీ అది తమ నిర్ణయమేనని అయన అన్నారు

నాయకత్వంలో మార్పు గురించి పశ్నించగా దాని అధిష్ఠానవర్గం అంగీకరిస్తే వెంటనే పదవినుండి నివృత్తి పస్తానని అయన చెప్పారు

అయితే అధిష్ఠానవర్గంలోని ఏ ఒక్కరూ తమకు మారిన మా తరంగా మారాలని నాయకత్వం మార్పు గురించి చెప్పలేదని అయన అన్నారు

ఏ జనవరి 12 వ తేదీన బడ్జెట్ సమావేశాల పారంభ కావడానికి ప్రాముఖ్యమే బీహార్ లో తివ్ర విసరణ జరగవచ్చని అయన అన్నారు

ప్రతిపక్షసభ్యుల సూచన

(1వ పేజీ తరువాయి)

వృద్ధ సాధనకు తేసున్న శ్రద్ధను అయన ప్రశంసించారు

పర్యటన, ఆమోదాన్ని తెలిపిన వివరపరిశ్రమలను ఏర్పరచడం ద్వారా 3 వేలమందికి కొత్తగా ఉద్యోగాలను కల్పించవచ్చని పశ్నకు గారు సేలం జిల్లా ఉపాధి కల్పనాధికారి కడపలోపోస్ గారు యేటు కేంద్రాన్ని ఏర్పరచి దానిని విశ్వవిద్యాలయంగా అభివృద్ధి పరచాలని శ్రీ సత్యనారాయణ కోరారు

రాష్ట్రంలో ఏటా వుద్యోగ సాధక కార్యాలయాలలో నమోదు చేయించుకొనే నిరుద్యోగుల సంఖ్య లక్షలకొద్దీ పెరుగుతున్నా, వారి సమస్య పస్తావించారని గవర్నర్ పస గంటలో పట్టి పర్యవసానం లేదని శ్రీ వి శ్రీకృష్ణ అన్నారు

నిరుద్యోగ సమస్య తీవ్రతరం అవుతున్నదని ఆరోపణలతోపాటు అవినీతి కూడా పెరగడానికి దారితీస్తున్నదని ఎత్తు వు ఆ సమయంలో పిటిఐ అవినీతి తాండవించి ఉందుకొన్నదని అయన విమర్శించారు తూనీ పక్కనాలను పమ్మ లేయడానికి భూస్వాములు దేనున్న అక్రమాలకు వారికి రక్షణ తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వం కమిటీని వేయాలని పభుత్వం అమలు పరచదగిన భూస్థిరాలను వివరంచేయడానికి భూస్వాములు దాదా కుతంత్రాలు పన్నుతున్నారని తమ మిగులు భూములను పంచివేసుకుంటున్నారని కమ్యూనిస్టు నాయకుడు అన్నారు భూములు అదాయాన్ని వ్యవసాయపన్నుగా శాస్త్రీయ పద్ధతిలో విధించడానికి పభుత్వం పూనుకోవాలని అయన కోరారు

విశాఖపట్నం కర్మాగారాన్ని గురించి రాష్ట్ర పభుత్వం ఉదాసీనంగా ఉందరాదనీ ఈ పరిశ్రమ అంచనాలు 18వందల కోట్లకు పెరిగాయని కేంద్ర పభుత్వం అన్నదనుకు రెండుకోట్ల రూపాయలను మాత్రమే కేటాయించిందని శ్రీకృష్ణ అన్నారు

అశ్రమంత్రిదాన్ని గురించి పతులు బాక్సైట్ గనుల తవ్వకాలను రాష్ట్ర పభుత్వం నిరోధించాలని అభివృద్ధి నిరోధకులు పజాస్వామికవ్యవస్థను ధ్వంసం చేయకలపడుతున్నారని అభివృద్ధికులు దాని పయత్నాలను నమ్మ చేయాలని అయన కోరారు

కె వెంకటరావు కాంగ్రెస్ మతాలు దర్శనాన్ని అనుసరించి భూముల విపరీతం పెల్లడించడానికి ఇచ్చిన గడువును పొడిగించాలని కోరారు పంటలు పశువుల భీమాను పవేశపెట్టాలని సూచించారు

పజల సమస్యలను పభుత్వ పరిష్కరించలేకపోతున్నదని సి పి కె రావు ఖండించి విమర్శించారు. అధికారపక్షంలో స్వర్థలాభాన్నాయని అపారి రాష్ట్రంలోశాంతి భద్రతలను ఎలాకాపాడగలదని అయన పశ్నించారు

పభుత్వంలో అసమర్థత పేరుకుపోయిందని తమ బలాలు ఆహారధాన్యాల విషయంలో మిగులు ఉత్పత్తులయినా కాకపోవడానికి పజల ఆకలిబాధలే ఆలమదిస్తున్నారని బడ్జెటేతర పద్దులు మానివి అమలుపరచే పదకాలు కేవలం కన్నీటి తుడుపులేనని కాని పజల పయోజనం పొందడంలేదని సి పి కె రావు అన్నారు

25 వేల రూపాయల లవంగాలు స్వాధీనం

విజయవాడ, జనవరి 29 (పిటిఐ)

విదేశాలనుండి అక్రమంగా రవాణా చేసిన 25 వేల రూపాయల లవంగాలను విజయవాడ పోలీసు ఇన్నిన్న రాత్రి పట్టుకొన్నారు

ఇద్దరు వ్యక్తులు నెల్లిపై మూటలతో వెడుతుండగా వారిని అటకాయించానని వారి మాటను వదలిపారిపోయారనీ, పట్టుబడిన లవంగాలను ఎక్సైజ్ అధికారులకు అప్పగించామనీ పోలీసు డిప్యూటీసూపరింటెండెంట్ శ్రీ వి రామచంద్రుడు తెలిపారు

31 న నగరంలో నూలుమిల్లుల సమాఖ్య సర్వసభ్య సమావేశం

హైదరాబాద్, జనవరి 29

కేంద్ర పరిశ్రమలు, సహకారశాఖ మంత్రి శ్రీ టి ఎ పాయి అఖిల భారత సహకార నూలు మిల్లుల సమాఖ్య సర్వసభ్య సమావేశానికి ఈ నెల 31 న ఉదయం 11.30 గంటలకు ఇక్కడి జూబిలీ హాలులో ప్రారంభోత్సవం చేస్తారు. కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పొట్టెస్ డి పి దేశాయ్ అధ్యక్షత వహిస్తారు

రాష్ట్ర ముఖ్యమంత్రి జేనేతాశాఖమంత్రి సమావేశానికి హాజరవుతారు

ట్రక్కు దూసుకుపోగా ఏడుగురి మృతి

పాట్నా, జనవరి 29 (పిటిఐ)

